RNI NO : TELTEL/2023/88524

మెదక్ టైమ్స్ దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 295
ఆదివారం, అక్టోబర్ 11, 2026 , పేజీలు - 4 వెల : 2/-

సాధ్యం కాదనే భావనను
మనసులోంచి తొలగించుకోవడమే
విజయపథంలో వేసే
తొలి అడుగు
- టెన్నిసన్

మోదీజీ ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి-

మేం వెనక్కి తగ్గబోం



న్యూఢిల్లీ: దిల్లీ సీజేపీ ఆందోళనల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ, ఆర్ఎస్ఎస్‌పై తాను పదేళ్లకుపైగా పోరాడుతున్నట్లు తెలిపారు. వారి అసలైన లక్షణం పిరికితనమంటూ ఆరోపించారు. గత 15 ఏళ్లలో దేశానికి ఏం జరిగిందో, అది మళ్లీ జరగనివ్వమని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై దాడి చేసిన ఈ పాలకులను దించి తీరుతామని పునరుద్ఘాటించారు.

"మోదీ గారూ మీకు సచ్చినట్లు చేయండి. పోలీసులందరినీ రంగంలోకి దించండి. 10 వేలు, 20 వేలు, 50 వేలు మీకు ఎంతమంది కావాలంటే అంతమందిని రప్పించండి. నాయకులు, యువకులు అందరినీ అరెస్టు చేయండి. మేము మిమ్మల్ని చుట్టుముట్టాం, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. యువతా మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. నిరసనలను కొనసాగించండి"" అని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేశారు. మోదీ, అమిత్‌షా, మోహన్‌భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ ధోబాల్ విలన్లు అంటూ ఎద్దేవా చేశారు.

ఏపీలో బీసీ రిజర్వేషన్ల అమలుకు

కేబినెట్ గ్రీన్‌సిగ్నల్



అమరావతి: ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగా హన కల్పించాలని ముఖ్యమంత్రి చం ద్రబాబు సూచించారు. రాష్ట్ర సచివా లయంలో ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్‌నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అం చనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు, రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉత్పన్న మయ్యే పరిణా మాలను రైతులకు వివరించడంతోపాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు.ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనే దానిపై రైతులకు వివరించాలని ముఖ్య మంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లాను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు.

విద్యార్థులకు సైకో మెట్రిక్ టెస్టులు : చదువులో టాపర్ అయిన రంపచోడవరం విద్యార్థి శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకు ంటున్నామని అధికారులు సీఎంకు వివరిం చారు. మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడం తోపాటు టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రధాని ఏపీ పర్యటనపై సమీక్ష : మరోవైపు భోగాపురం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో సమావేశం నిర్వహించారు.

విద్యుత్ సమస్య ఉంది

పొదుపుగా వాడుకోండి

- ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు.
- ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.



హైదరాబాద్ : విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులపై సీఎస్, సీఎంవో ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమీక్షలో నరేందర్‌రెడ్డి, రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ ఆనంద్ పాల్గొన్నారు.విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి ఎల్‌నినో వల్ల భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి ఉందని, వచ్చే జూన్ వరకు సాగు, తాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదని, ఉత్పత్తి అవుతున్న కరెంట్?ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యుత్ ఆధారిత పనులను తాత్కాలికంగా వాయిదా వేస్తే మంచిదని సూచించారు.చుక్క నీరు కూడా వృధా కాకూడదు ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావంపై , సినిమా, మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

హైదరాబాద్ హైస్పీడ్ రైల్..

భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా నిర్మించ తలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది.కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు."రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి



హైదరాబాద్, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు.శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు.కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి

హైదరాబాద్ : గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్యతెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగ ులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్ల గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు.రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.



బేబీ రుక్సానాకు మెరుగైన వైద్యం, ఆమె తల్లికి ఉద్యోగం కల్పిస్తాం



హైదరాబాద్, అక్టోబరు 10 :

గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఉషారాణితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు చిన్నారికి పుట్టినప్పుడే నీలోఫర్‌లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు.ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో మూడు నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు.

జగన్‌కు ఈడీ షాక్

అక్రమాస్తుల కేసులపై హైకోర్టును ఆశ్రయించిన ఏజెన్సీ



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరు తూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' (ఈడీ) తెలం గాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్క రించేలా ఆదేశాలు ఇవ్వాలని ఈడీ తన పిటి షన్‌లో అభ్యర్థించింది.సుదీర్ఘకాలంగా పెండిం గ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెం డింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నిందితులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు పరిష్కా రం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది.గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ జరగాల్సి ఉంది.

నేటి నుంచే అమీన్‌పూర్‌లో

దేవీ శరన్నవరాత్రుల వైభవం

- శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఘనంగా ఏర్పాట్లు
- ఈ నెల 20వ తేదీ వరకు కనులపండువగా దేవీ నవరాత్రి మహోత్సవాలు
- మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబైన వేడుకలు
- వేలాదిగా తరలిరానున్న భక్తులు -- విస్తృత ఏర్పాట్లు చేసిన ఉత్సవ కమిటీ





అమీన్‌పూర్, అక్టోబర్ 10:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామం లో పెద్ద చెరువు సమీపంలో వెలసిన శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణం దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పర్యవేక్షణ, సహాయ సహకారాలతో ఈ నెల 11వ తేదీ నుంచి 20వ తేదీ వరకు దసరా నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

17 ఏళ్ల ఘన చరిత్ర -- భక్తిశ్రద్ధలతో వేడుకలు

అమీన్‌పూర్‌లో గత 17 సంవత్సరాలుగా దేవీ శరన్నవరాత్రులను గ్రామస్తులందరి భాగస్వామ్యంతో నిరంతరాయంగా, ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. మొదట్లో పెద్ద చెరువు తీరాన వరుసగా 15 సంవత్సరాల పాటు అమ్మవారి మండపాన్ని నెలకొల్పి ఉత్సవాలను ఘనంగా జరిపించారు. అనంతరం శ్రీ నాగలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో వేడుకలు ప్రారంభించగా, ఈ ఏడాది ఇక్కడ రెండో సంవత్సరం ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. మొత్తంమీద 17 ఏళ్లుగా గ్రామ ప్రజలు, భక్తుల సంపూర్ణ సహకారంతో ఈ నవరాత్రులు విజయవంతంగా కొనసాగుతున్నాయి.ప్రతిరోజూ ప్రత్యేక అలం కారాలు, పూజలుఈ నెల 11 నుంచి 20 వరకు జరిగే తొమ్మిది రోజుల ఉత్సవాల్లో జగ న్మాత రోజూ ఒక్కో విశిష్ట రూపంలో భక్తులకు దర్శనమి వ్వనున్నారు. ఉదయం సుప్రభాత సేవ, గణ పతి పూజ, కలశ స్థాపన, నిత్య చండీ హోమా లు, కుంకుమార్చనలు, సాయం త్రం వేళల్లో మహిళలచే సామూహిక లలితా సహస్రనామ పారాయణాలు, విశేష హారతులు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిం చనున్నారు.

భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను సమీక్షిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ... మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ప్రత్యేక శ్రద్ధ, మార్గదర్శకత్వంతో ఈ ఏడాది ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహి స్తున్నాం. రోజూ అమీన్‌పూర్ పరిసర ప్రాం తాల నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తర లివచ్చే అవకాశం ఉన్నందున, ఎవరికీ ఎలాం టి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశాం. తాగునీటి వసతి, క్యూలైన్లు, ప్రత్యేక పార్కింగ్, నిరంతర విద్యుత్ దీపాలంకరణ, పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాం."గ్రామ ప్రజలంతా కులమతాలకతీతంగా ఐక్యంగా పాల్గొని, అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పిలుపు నిచ్చారు. దీంతో అమీన్‌పూర్ గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుని, పండుగ వాతావరణం నెలకొంది.

అమీన్‌పూర్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు..

మహిళలతో కలిసి ఆడిపాడిన తుమ్మల సునీత





అమీన్‌పూర్ అక్టోబర్ 10:
(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి

తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో అత్యంత ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. స్థానిక పీఎన్ఆర్ కాలనీ, సాయి అంబికా కాలనీ మరియు సాయి రాజేశ్వరి కాలనీ ఫేజ్-2లలో కాలనీవాసులు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.
ఈ వేడుకలకు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి సతీమణి తుమ్మల సునీత గారు ముఖ్య అతిథిగా విచ్చే శారు. కాలనీకి విచ్చేసిన ఆమెకు కాలనీ ప్రతి నిధులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, మహిళలు ఆమెను శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం కాలనీ మహిళలతో మమేకమైన తుమ్మల సునీత, బతుకమ్మ చుట్టూ తిరుగుతూ లయబద్ధంగా చప్పట్లు కొడుతూ బతుకమ్మ ఆటపాటల్లో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు.ఈ సందర్భంగా తుమ్మల సునీత మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని కొనియాడారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో మొదలయ్యే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో సాగి, సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని పేర్కొన్నారు. తీరొక్క పూలతో గౌరమ్మను కొలిచి ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఐక్యతతో పండుగ జరుపుకోవడం తెలంగా ణకే ప్రత్యేకమైన సాంస్కృతిక వైభవమని అన్నారు. మహిళలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతో షాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు ఆమె తెలిపారు.ఈ సంబరాల్లో కాలనీ కమిటీ బాధ్యులు, పెద్ద సంఖ్యలో మహిళలు, యువ తులు, చిన్నపిల్లలు పాల్గొని వేడుకలను అత్యం త వైభవంగా జరుపు కున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, తలారి రాములు, కొల్లూరి యాదగిరి, కాలనీ పెద్దలు, కాలనీ వాసులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

30 ఏళ్లు దాటిన తరువాత కండరాల నిర్మాణం సాధ్యం కాదా

నిపుణులు ఏం చెబుతున్నారు



ఇరవై ఏళ్ల వయసులో కండరాలను పెంచుకోవడం సులభమా? ముప్పై ఏళ్ల వయసులోనూ అదే స్థాయిలో కండరాలను అభివృద్ధి చేసుకోవచ్చా బరువులతో వ్యాయా మం ప్రారంభించే చాలామందికి ఈ సందేహాలు ఎదురవుతుంటాయి. వయసు పెరిగే కొద్దీ శరీరం కోలుకునే వేగం, కొన్ని శారీరక ప్రక్రియల్లో మార్పులు వస్తాయి. అయితే, ముప్పై ఏళ్లు దాటగానే కండరాలను పెంచుకోవడం కష్టమైపోతుందని భావించా ల్సిన అవసరం లేదు. సరైన వ్యాయామం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, నాణ్యమైన నిద్ర, శరీరానికి తగిన విశ్రాంతి ఇవ్వడం వంటి అలవాట్లతో ముప్పై ఏళ్ల వయసులోనూ కండరాలను బలంగా, దృఢంగా తీర్చిదిద్దు కోవచ్చు. ఇరవై ఏళ్ల వయసులో హార్మోన్ల స్థాయిలు, శరీరం వ్యాయామానికి అలవాటు పడే సామర్థ్యం, కోలుకునే వేగం అనుకూ లంగా ఉంటాయి. దీంతో కొందరు కఠినమైన వ్యాయామాలను సులభంగా తట్టుకుని త్వరగా కోలుకుంటారు. అయితే, ఇరవై ఏళ్ల వయసులో ఉన్న ప్రతి ఒక్కరికీ కండరాలు వేగంగా పెరుగుతాయని చెప్పలేం. వ్యాయా మంలో క్రమబద్ధత, ఆహారం, నిద్ర, ఒత్తిడి, జన్యుపరమైన అంశాలు కూడా కండరాల పెరుగుదలపై ప్రభావం చూపుతాయి. ఇరవై ఏళ్ల వయసులో సరిగ్గా వ్యాయామం చేయని వారికంటే, ముప్పై ఏళ్ల వయసులో క్రమ బద్ధమైన వ్యాయామం ప్రారంభించిన వారు మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం ఉంది.

కండరాల నిర్మాణం వీలవుతుందా..

ముప్పై ఏళ్లు దాటినంత మాత్రాన కండరాల ను పెంచుకునే సామర్థ్యం తగ్గిపోదని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ వయసులో కొందరికి వ్యాయామం తర్వాత శరీరం కోలు కోవడానికి కొంత ఎక్కువ సమయం పడు తుంది. ముఖ్యంగా అధిక తీవ్రతతో వ్యాయా మం చేయడం, తగినంత నిద్ర లేకపోవడం, సరైన ఆహారం తీసుకోకపోవడం వంటి పరిస్థితుల్లో ఈ మార్పు ఎక్కువగా కనిపిస్తుం ది. ఉద్యోగ బాధ్యతలు, కుటుంబ బాధ్యతలు, ఒత్తిడి కారణంగా విశ్రాంతికి సమయం తగ్గడం కూడా దీనికి కారణం అవుతాయి. ఇరవై ఏళ్ల వారైనా, ముప్పై ఏళ్ల వారైనా కండ రాలు అభివృద్ధి చెందాలంటే వాటికి తగిన వ్యాయామ ప్రేరణ అవసరం. ఇందుకోసం క్రమంగా బరువులు పెంచడం, పునరావృ తాల సంఖ్యను పెంచడం, వ్యాయామ సెట్లు లేదా మొత్తం వ్యాయామ పరిమాణాన్ని అవసరానికి అనుగుణంగా పెంచడం వంటి పద్ధతులను అనుసరించాలి. అయితే, బరువు లు పెంచే సమయంలో సరైన పద్ధతిలో వ్యాయామం చేయడం ముఖ్యం. వ్యాయామ శాలలో ఎక్కువ సమయం గడిపినంత మాత్రా న కండరాలు ఎక్కువగా పెరుగుతా యని భావించకూడదు. కండరాలకు తగిన శ్రమ కల్పించడంతోపాటు, అవి కోలుకు నేందుకు అవసరమైన సమయాన్ని కూడా ఇవ్వాలి.

ఆహారం కూడా ముఖ్యమే..

కండరాల పెరుగుదలకు వ్యాయామంతో పాటు ఆహారం కూడా కీలకం. వ్యాయామం కండరాల అభివృద్ధికి ప్రేరణనిస్తే, ఆహారం లోని పోషకాలు వాటి మరమ్మత్తు, పెరుగు దలకు అవసరమైన పదార్థాలను అందిస్తాయి. అందువల్ల రోజువారీ ఆహారంలో తగినంత ప్రోటీన్ ఉండేలా చూసుకోవాలి. గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, చికెన్, తక్కు వ కొవ్వు కలిగిన మాంసం, సోయా, బీన్స్, పప్పుధాన్యాలు వంటి వాటి ద్వారా ప్రోటీన్ పొందవచ్చు. ప్రోటీన్‌తోపాటు రోజంతా తీసుకునే మొత్తం కేలరీలు, ఆహార నాణ్యత కూడా ముఖ్యమే. కండరాలను పెంచుకో వాలనే లక్ష్యానికి అనుగుణంగా సమతుల్య మైన ఆహారం తీసుకోవాలి. అలాగే, నిద్రకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలి. నిరంతరం సరిఎ డా నిద్ర లేకపోతే శరీరం కోలుకునే ప్రక్రియ, శక్తి స్థాయిలు, వ్యాయామ సామర్థ్యం దెబ్బతి ంటాయి. వారంలో ఆరు రోజులు వ్యాయా మం చేసినా, సరిగా నిద్రపోని వ్యక్తికి ఆశిం చిన ఫలితాలు రావు. తగినంత విశ్రాంతితో కూడిన వ్యాయామ ప్రణాళికను పాటించే వ్యక్తి మెరుగైన పురోగతి సాధిస్తారు. ముఖ్యంగా ముప్పై ఏళ్ల వయసులో ఉద్యోగం, కుటుంబ బాధ్యతల మధ్య నిద్రకు, విశ్రాంతికి సమయం కేటాయించడం అవసరం.

ఫలితాలను ప్రభావితం చేసే అంశాలివే..

కండరాల పెరుగుదల అనేది కేవలం వ్యాయా మశాలకు వెళ్లడంపైనే ఆధారపడదు. అధిక ఒత్తిడి, సరైన నిద్ర లేకపోవడం, క్రమం తప్పిన భోజనం, వ్యాయామంలో స్థిరత్వం లేకపోవడం వంటివి కూడా ఫలితాలను ప్రభా వితం చేస్తాయి. అందుకే ఒకే వయసులో ఉన్న ఇద్దరు వ్యక్తులకు వేర్వేరు ఫలితాలు వస్తాయి. వ్యాయామం, ఆహారం, నిద్ర, ఒత్తిడి నియంత్రణపై శ్రద్ధ పెట్టే వ్యక్తి ముప్పై ఏళ్ల వయసులో వ్యాయామం ప్రారంభి ంచినప్పటికీ మంచి ఫలితాలు సాధించవచ్చు. గతంలో తీవ్రమైన వ్యాయామం చేయని వారు కూడా ముప్పై లేదా ముప్పై రెండేళ్ల వయసులో సరైన ప్రణాళికతో బరువులతో వ్యాయామం ప్రారంభిస్తే కండరాల బలం, పరిమాణంలో గణనీయమైన మార్పులను సాధించవచ్చు. దీనికి వయసు కంటే క్రమ బద్ధత ఎంతో ముఖ్యం. సరైన వ్యాయామ ప్రణాళికను అనుసరించడం, క్రమంగా వ్యాయామ తీవ్రతను పెంచడం, తగినంత ప్రోటీన్ తీసుకోవడం, నాణ్యమైన నిద్ర పొందడం, కండరాలకు విశ్రాంతి ఇవ్వడం, ఒత్తిడిని నియంత్రించడం, దీర్ఘకాలం పాటు వ్యాయామాన్ని కొనసాగించడం ముఖ్యమైన అంశాలు.

విశ్రాంతి కూడా ముఖ్యమే..

ముప్పై ఏళ్ల వయసులో వ్యాయామం చేసే వారు తమ శరీరం స్పందించే తీరును బట్టి వ్యాయామ పరిమాణాన్ని, విశ్రాంతి సమ యాన్ని సర్దుబాటు చేసుకోవాలి. అధిక పరిమాణంలో వ్యాయామం చేయడం కంటే అవసరానికి తగిన శిక్షణను ఎంచుకోవడం మంచిది. కఠినమైన వ్యాయామాల మధ్య తగినంత విశ్రాంతి తీసుకోవాలి. కండరాల నొప్పి ఎక్కువకాలం కొనసాగడం లేదా వ్యాయామ సామర్థ్యం తగ్గిపోవడం వంటి లక్షణాలను గమనించాలి. అయితే, ముప్పై ఏళ్లు వచ్చాయని బరువులు ఎత్తడం మానే యాల్సిన అవసరం లేదు. వయసు, శారీరక సామర్థ్యం, వ్యాయామ అనుభవం, కోలుకునే వేగం, వ్యక్తిగత లక్ష్యాలకు అనుగుణంగా వ్యాయామ ప్రణాళికను రూపొందించు కోవాలి. కండరాల పెరుగుదల ముప్పై ఏళ్ల వయసులో ఒక్కసారిగా ఆగిపోదు. ఇరవై ఏళ్ల వయసులో

శరీరం త్వరగా కోలుకోవడం వంటి కొన్ని ప్రయోజనాలు ఉంటాయి.

అయి నప్పటికీ, సరైన వ్యాయామం, పోషకాహారం, నాణ్యమైన నిద్ర, తగిన విశ్రాంతి, దీర్ఘకాలిక క్రమబ ద్ధతతో ముప్పై ఏళ్ల వయసులోనూ, ఆ తర్వాత కూడా కండరాలను బలంగా అభివృద్ధి చేసుకోవ చ్చని నిపుణులు చెబుతున్నారు.

చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో

అంతర్జాతీయ బాలికా దినోత్సవం -బతుకమ్మ వేడుకలు



చేగుంట అక్టోబర్ 10 మెదక్ టుడే న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు, చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని ప్రతిభావంతులైన బాలికలను సన్మానించడం జరిగింది.అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.సద్దుల బతుకమ్మ రోజున భద్రతా పరమైన జాగ్రత్తలు తీసుకోవడం.

జరుగుతుందని, వేడుకలు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు నిర్వహించడం జరుగుతుం దని, కావున గ్రామంలోని అక్కాచెల్లెళ్లు, గ్రామ ప్రజలు అందరూ సహకరించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ కొండి మమత, వార్డు సభ్యులు చౌదం స్వప్న నర్సిం లు, యాట మౌనిక బాలకృష్ణ, గరిగే మంజుల గిరి, కొండి కలమ్మ మల్లేష్ తదితరులు పాల్గొని బాలికలను సన్మానించారు.

ప్రతి ఒక్కరు తరచూ చేయించుకోవాల్సిన

ముఖ్యమైన వైద్య పరీక్షలు ఇవే

రక్త పరీక్షల ద్వారా మన శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎలా ఉన్నాయి, ఐరన్ నిల్వ ఎలు సరిపోతున్నాయా, శరీరంలో వాపు సూచనలు ఉన్నాయా వంటి అనేక విష యాలను తెలుసుకోవచ్చు. అయితే, వైద్య పరీ క్షల నివేదికల్లో ఉండే సంఖ్యలు, వైద్య పదాల అర్థాలు చాలామందికి సులభంగా అర్థం కావు. అందువల్ల నివేదికలోని ఏ అం శాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలో తెలుసు కోవడం ముఖ్యం. పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ తన సూచనల్లో భాగంగా ఐదు ముఖ్యమైన ఆరోగ్య సూచికలను వివ రించారు. అవి హెచ్‌బీఏ1సీ, ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు, ఫెరిటిన్, ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్, హెచ్‌ఎస్-సీఆం ర్‌పీ. హెచ్‌బీఏ1సీ పరీక్ష గత మూడు నెలలుగా రక్తంలో చక్కెర స్థాయిలు సగటున ఎలా ఉన్నాయో తెలియజేస్తుంది. ఒకరోజు చేసిన పరీక్షలో వచ్చిన ఫలితాన్ని మాత్రమే కాకుం డా, గత కొంతకాలంగా చక్కెర నియంత్రణ ఎలా ఉందో అంచనా వేయడానికి ఇది ఉపయోగపడుతుంది.ఎల్‌డీఎల్, హోమా-ఐఆర్..ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లు సాధారణంగా కొలెస్ట్రాల్ పరీక్షలో భాగంగా ఉంటాయి. ఎల్‌డీఎల్ ఒక రకమైన కొలెస్ట్రాల్ కాగా, ట్రైగ్లిజరైడ్లు రక్తంలో ఉండే కొవ్వు పదార్థాలు. వీటి స్థాయిల ద్వారా శరీరం కొవ్వులను, అదనపు కేలరీలను ఎలా వినియో గించుకుంటుందో అర్థం చేసుకోవడానికి వీలవుతుంది. ఫెరిటిన్ పరీక్ష శరీరంలో నిల్వ ఉన్న ఐరన్ పరిమాణం గురించి తెలియజేస్తుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు సాధారణంగా ఉన్నప్పటికీ, ఫెరిటిన్ తక్కువగా ఉంటే శరీరంలో ఐరన్ నిల్వలు తగ్గినట్లు అర్థం అని భావించాలి. ఫాస్టింగ్ ఇన్సులిన్, హోమా-ఐఆర్ పరీక్షలు శరీరం ఇన్సులిన్‌ను ఎలా వినియోగించుకుంటుందో తెలుసుకో వడానికి ఉపయోగపడతాయి. వీటి ద్వారా ఇన్సులిన్ నిరోధకతను ప్రారంభ దశలో గుర్తించేందుకు వైద్యులకు సహాయపడతాయి. ఇక హెచ్‌ఎస్-సీఆర్‌పీ అనేది శరీరంలో వాపు లేదా ఇన్‌ఫ్లమేషన్‌కు సంబంధించిన సూచిక. గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని అంచనా వేయడానికి వైద్యులు ఇతర ఆరోగ్య వివరాలతోపాటు ఈ ఫలితాన్ని కూడా పరిశీలిస్తారు.

ఈ విషయాలను గమనించాలి..

అయితే, రక్త పరీక్షల ఫలితాలను అర్థం చేసుకునేటప్పుడు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. పరీక్షకు ముందు తీసుకున్న ఆహారం, పానీయాలు, వాడుతున్న మందులు లేదా పోషకాహార సప్లిమెంట్లు, అధిక శారీరక వ్యాయామం వంటి అంశాలు కొన్ని పరీక్షల ఫలితాలపై ప్రభావం చూపిస్తాయి. నెలసరి సమయంలో కూడా కొన్ని పరీక్షల ఫలితాల్లో మార్పులు కనిపించే అవకాశం ఉంది. అందు కే పరీక్షకు ముందు ఉపవాసం ఉండడం లేదా కొన్ని ఆహారాలను తీసుకోకుండా ఉండడం వంటి సూచనలు ఇస్తే వాటిని తప్పని సరిగా పాటించాలి. పరీక్షకు ఎలా సిద్ధం కావాలో వైద్యులు లేదా ఆరోగ్య నిపుణులు తెలియజేస్తారు.

కారేపల్లిలో పంతుళ్ల కొరత.. ఇంట్లో పూజలకూ దొరకని పురోహితులు

కారేపల్లి, అక్టోబర్ 10: ఖమ్మం జిల్లా కారేపల్లి మండలంలో పురోహితుల కొరత రోజురోజు కూ తీవ్రంగా మారుతోంది. స్వల్ప కాలంలోనే ముగ్గురు పురోహితులు వివిధ అనారోగ్య సమస్యలతో మృతిచెందడంతో పలు గ్రామా ల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించేం దుకు పూజారులు అందుబాటులో లేక ప్రజలు, భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
వయసు పైబడిన పురోహితులు అనారోగ్య సమస్యలతో సేవలకు దూరమవడం, ఇటీవల



పలువురు మృతిచెందడం, కొత్త తరం యువత ఈ వృత్తిపై ఆసక్తి చూపకపోవడం కొరతకు ప్రధాన కారణాలుగా స్థానికులు పేర్కొంటు న్నారు. దీంతో మండలంలోని అనేక గ్రామాల ప్రజలు అందుబాటులో ఉన్న కొద్దిమంది పురోహితులపైనే ఆధారపడాల్సి వస్తోంది.

శుభకార్యాలకు ముందస్తు బుకింగ్

వివాహాలు, గృహప్రవేశాలు, నామకరణాలు, వ్రతాలు, పితృకార్యాలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు, పండుగల సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలకు పురోహితుల అవసరం ఉంటుంది. అయితే పూజారుల సంఖ్య తగ్గడంతో ఆయా కార్యక్రమాల కోసం ముందుగానే వారిని సంప్రదించి సమయం ఖరారు చేసుకోవాల్సి వస్తోంది. ఒకే రోజు పలు కార్యక్రమాలు ఉన్నప్పుడు అందరికీ నిర్ణీత సమయంలో సేవలు అందించడం పురోహితులకూ కష్టంగా మారుతోంది.
గతంలో కుటుంబ వారసత్వంగా పురోహిత వృత్తిని కొనసాగించే సంప్రదాయం ఉండేదని స్థానికులు చెబుతున్నారు.అందోళన వ్యక్తం చేస్తున్నారు.

15 ఏళ్ల ఉద్యోగ జీవితం - రూ.40 కోట్ల అక్రమాస్తులు కూడగట్టిన అధికారి

వరంగల్, అక్టోబర్ 10:

ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే కారణంతో పౌర సరఫరాల సంస్థ మహబూబాబాద్ జిల్లా మేనేజర్ వాసంశెట్టి నరసింహారావును అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. ఏసీబీ డీఎస్పీ రమేశ్? ఆధ్వర్యంలో ఏడు బృందాలుగా ఏర్పడ్డారు. ఏకకాలంలో ఖమ్మంలోని నరసింహారావు నివాసంతో పాటు నేలకొండపల్లి, మహబూబాబాద్, గరిడేపల్లి, హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ తదితర ఏడు ప్రాంతాల్లో అతని కుటుంబ సభ్యులు, బంధువులు, బినామీల ఇళ్లల్లో సోదాలు నిర్వహించారు.తన 15 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో వేతనం ప్రకారం రూ. 48 లక్షల ఆస్తులు సంపాదించుకోవచ్చని ఏసీబీ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఆయన రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం రూ. 9.41 కోట్ల ఆస్తులు కూడగట్టుకున్నట్లు గుర్తించారు. వాటి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.40 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా



వేశారు.గతంలో రెండు సార్లు సస్పెండ్ఈ మేరకు డీఎస్పీ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం, సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలానికి చెందిన వాసంశెట్టి నరసింహారావు 2011లో సివిల్? సప్లై సంస్థలో ఉద్యోగంలో చేరారు. ఆరు నెలల నుంచి మహబూబాబాద్? జిల్లాలో అసిస్టెంట్? టెక్నికల్ మేనేజర్?, జిల్లా మేనేజర్? (డీఎం)గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయితే గతంలో నిర్మల్?, ఖమ్మం, వరంగల్? జిల్లాల్లో పనిచేసినప్పుడు ఆయనపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. పైగా గతంలో రెండు సార్లు సస్పెండ్ కూడా అయ్యారు.బహిరంగ మార్కెట్?లో రూ. 40 కోట్లకు పైనేఅయితే తాజాగా ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేయగా అతనితోపాటు భార్య, మామ, బినామీలపై ఉన్న అక్రమ ఆస్తులు బయటపడ్డాయి. తనిఖీల్లో ఒక కారు, 331.58 గ్రాముల బంగారం, కొన్ని వెండి ఆభరణాలు, రూ.15,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. వీటికి స్థిరాస్తులను కలిపితే బహిరంగ మార్కెట్?లో వాటి మొత్తం విలువ రూ. 40 కోట్లకు పైనే ఉంటుందని అధికారులు వివరించారు. నరసింహారావును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఆయన తీసుకుంటామన్నారు.వ్యవసాయ భూములు, బంగ్లాలుఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం బల్లెపల్లి, వెలుగుమట్లలో ఐదు ఇళ్ల స్థలాలు (1,230.16 చదరపు గజాలు), ఖమ్మంలో జీం2, జీం4 హైదరాబాద్? భవనాలు.సూర్యాపేట జిల్లా మోతె మండలం సిరికొండలో 21.30 ఎకరాలు, నామవరంలో 5.31 ఎకరాలు, గరిడేపల్లి మండలం కల్మలచెరువులో 1.08 ఎకరాల వ్యవసాయ భూములు ఉన్నట్లు ఏసీబీ గుర్తించింది.

'పెండింగ్‌లో రూ.4 వేల కోట్ల రైల్వే ప్రాజెక్ట్.



హైదరాబాద్ : మీ నాన్న కార్మిక శాఖా మంత్రిగా ఉండి ఏం పీకుతున్నడని ఎంపీ గడ్డం వంశీకృష్ణను బీఆర్ఎస్ నాయకుడు గౌతం ప్రసాద్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గౌతం ప్రసాద్ మాట్లాడుతూ.. మీ నాన్న ఏం పీకి కట్టలు కడుతున్నడు.. మీ నాన్నతోని ఈ రాష్ట్రానికి ఏం ఉప యోగముందని ప్రశ్నించారు. ఇండస్ట్రీల పేర్లతో ఎగదోచుకున్న, దోచుకున్న డబ్బు కాపాడుకోవడం కోసం పూటకో పార్టీ మార్చుకుంటూ.. మీ రాజకీయ పబ్బాన్ని గడుపుకుంటూ ఈ రోజు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుంటున్నారా.. మీరు.. ఇది మీరు చేస్తున్న రాజకీయం.. మీ సంపాదనను కాపాడుకునేందుకు, వేల కోట్ల రూపాయల భూమిని కాపాడుకోవడం కోసం పార్టీ మారి ప్రభుత్వం మారంగానే మళ్లీ కండువా మార్చుకుని ప్రజల ముందుకొచ్చే వ్యవహారం పెట్టుకున్న మీరు, మీ ముఖాలు పెట్టుకొని మా కేటీఆర్ గురించి మాట్లాడే స్థాయా మీది.. వెంట్రుక కృష్ణ.. వంశీకృష్ణ నువ్వు మా కేటీఆర్ గురించి మాట్లాడే స్థాయా.. మా నాయకుడి గురించి మాట్లాడే స్థాయా నీది.. సిగ్గు లేదు..నీకు కొంచెమున్నా.. వెంట్రుకల గురించి మాట్లాడటానికి అంటూ వార్నింగ్ ఇచ్చారు.రూ.4,210 కోట్లు రూపాయల రైల్వే ప్రాజెక్ట్ ఈ రోజు పెండింగ్‌లో ఉంది. దాని పొడువు 137 కిలోమీటర్లు.. డబ్బులు మంజూరైనా క్షేత్రస్థాయిలో దాని పనులు మొదలు కాలేదు.. ఏం చేస్తున్నవ్.. ఏం పీకుతున్నవో సమాజానికి సమాధానం చెప్పు.. ఎంపీ వెంట్రుక వంశీకృష్ణ నిన్నడుగుతున్నం.. నీకు దమ్ముంటే.. ధైర్యముంటే.. సత్తా ఉంటే ప్రజల ముందుకొచ్చి సమాధానం చెప్పు.. అని గౌతం ప్రసాద్ సవాల్ విసిరారు.

రంగారెడ్డి జిల్లాలో రూ.2 లక్షల విలువైన ఎండీఎంఏ డ్రగ్స్ పట్టివేత



రంగారెడ్డి, అక్టోబర్ 10:

జిల్లాలో షాబాద్‌లో ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుబడింది. బెంగళూరు నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి షాబాద్‌లో విక్రయించేందుకు యత్నించగా.. పోలీసులు పట్టుకున్నారు. ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. షాబాద్ మండలంలోని నాగరగూడ టీ పాయింట్ సమీపంలో డ్రగ్స్ పోలీసులు, అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి దాదాపు 13.97 గ్రాముల ఎండీఎంఏ మాదకద్రవ్యాలు, మూడు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేశారు. పట్టుబడిన మాదకద్రవ్యాల విలువ సుమారు రూ.2 లక్షలు ఉంటుందని అంచనా.నిందితులు పెయింటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. అధిక డబ్బు సంపాదించాలనే ఆశతో బెంగళూరు నుంచి డ్రగ్స్ కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. మోకిలా, కోకాపేట తదితర ప్రాంతాల్లో అధిక ధరలకు విక్రయించేందుకు ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థులు, ఇతర వ్యక్తులను లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.పట్టుబడిన వారు మారం వంశీ రెడ్డి (23), వీర ప్రవీణ్ కుమార్ (28) గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ శంకర్‌పల్లి మండలం ఇంద్రారెడ్డి నగర్‌కు చెందినవారిగా తెలిపారు. నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చేవెళ్ల డీసీపీ యోగేష్ గౌతమ్ వెల్లడించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని యువతకు, విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు.

పండగ నేపథ్యంలో కిటకిటలాడుతున్న బస్టాండ్‌లు - అదనపు బస్సులు నడపాలని విజ్ఞప్తి

హైదరాబాద్ :

దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారితో హైదరాబాద్‌లోని బస్టాండ్లు కిటకిటలాడుతున్నాయి. ప్రజలు ఇబ్బందులు లేకుండా 7వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు టీజీఎస్?ఆర్టీసీ ప్రకటించింది. జేబీఎస్, ఎంజీబీఎస్‌తో పాటు ఉప్పల్, ఎల్?బీనగర్, ఆరాంఘర్ తదితర కూడళ్ల నుంచి కూడా ప్రత్యేక బోర్డింగ్ పాయింట్లను ఏర్పాటు చేసింది. రద్దీ దృష్ట్యా శనివారం నుంచి ఈ నెల 22 వరకు 1300 బస్సులను వివిధ జిల్లాలకు నడిపేలా గ్రేటర్ ఆర్టీసీ ప్రణాళిక రూపొందించింది. శుక్రవారం 50 అదనపు బస్సులను పంపినట్లు గ్రేటర్ ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.శ్రీధర్ పేర్కొన్నారు.పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లేందుకు బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. గంటల తరబడి బస్టాండ్‌లోనే వేచి ఉండాల్సివస్తోందని వాపోతున్నారు. మరిన్ని



బస్సులు నడిపి తమను గమ్యస్థానాలకు చేర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రజలు ఇబ్బందులు లేకుండా 7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు."పండగ సందర్భంగా పిల్లలు ఇంటికి వెళ్లడానికి వచ్చారు. బస్టాండ్లు రద్దీగా ఉన్నాయి. అదనపు బస్సులు నడిపితే అందరికీ సౌకర్యంగా ఉంటుంది. అధికారులు స్పందించి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నాం" - గంగాధర్, ప్రయాణికుడు"నేను గంట నుంచి బస్సు కోసం వేచి చూస్తున్నాను. బస్టాండ్? చాలా రద్దీగా ఉంది. బస్సులు లేటుగా వస్తున్నాయి" - శ్వేత, విద్యార్థినిజేబీఎస్ నుంచి ఈ నెల 10 నుంచి 13 వరకు సాధారణ సర్వీసులతో పాటు రోజుకు వంద, 16, 17, 18 తేదీల్లో 300 నుంచి 400 అదనపు సర్వీసుల ద్వారా ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చనున్నట్లు పికెట్ డిపో మేనేజర్ శ్రీనివాస్‌రావు తెలిపారు. ఎంజీబీఎస్ నుంచి రోజూ 3400 సర్వీసులను ఆర్టీసీ నడుపుతుండగా పండగ నేపథ్యంలో మరో 1000 బస్సులను అదనంగా నడపాలని ఆర్టీసీ ప్రణాళికలు రూపొందించింది."7 వేల ప్రత్యేక బస్సులను నడుపుతున్నాం. ఈ నెల, 9, 10, 16, 17, 18 అదనపు బస్సులను నడుపుతున్నాం. రద్దీని బట్టి ఎక్కువ బస్సులను రన్ చేస్తాం" - ఆర్టీసీ అధికారిప్రైవేట్ వాహనాలే దిక్కుఆర్టీసీ బస్సులు సరిపోకపోవడంతో ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదనుగా వారు అందిన కాడికి దండుకుంటున్నారు.

ఢిల్లీని పాకిస్థాన్‌కు అప్పగించారా?: కేంద్రంపై నారాయణ తీవ్ర ఆగ్రహం

హైదరాబాద్:

ఢిల్లీలో నిర్బంధంపై కేంద్ర ప్రభుత్వంపై సీపీఐ నారాయణ ఫైర్ తెలంగాణ ఆర్టీసీ ఎన్నికల్లో ఏఐటీయూసీ గెలుపుపై హర్షం కమ్యూనిస్టులను ఓడించాలన్న కాంగ్రెస్‌పై విమర్శలు సీపీఐ సీనియర్ నేత నారాయణ కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీలో పూర్తిస్థాయి లాక్‌డౌన్ విధించారని, ఇంతకీ ఢిల్లీని పాకిస్థాన్‌కు ఏమైనా అప్పగించారా అని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో ఒక వీడియో విడుదల చేశారు.శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వచ్చిన వారిని అణచివేసేందుకు 50 వేల నుంచి 75 వేల మంది పోలీసు, ఇతర భద్రతా సిబ్బందిని మోహరించి సాధారణ జనజీవనాన్ని స్తంభింపజేయడం అన్యాయమని అన్నారు. కేంద్రం తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని



హెచ్చరించారు. ప్రస్తుతం కేంద్రం పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైందని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలపై న్యాయ నిపుణులు, సుప్రీంకోర్టు కూడా స్పందిస్తున్నాయని గుర్తుచేశారు.ఇదే సమయంలో, తెలంగాణ ఆర్టీసీ కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో ఏఐటీయూసీ అనుబంధ ఎంప్లాయీస్ యూనియన్ విజయం సాధించడంపై నారాయణ సంతోషం వ్యక్తం చేశారు. అయితే, ఈ ఎన్నికలను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా రాజకీయ పోటీగా మార్చిన కాంగ్రెస్ పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. అధికార అహంకారంతో కమ్యూనిస్టులను ఓడించాలని పిలుపునివ్వడం సరికాదన్నారు. ప్రజల ఉద్యమాలను అణచివేతతో ఆపలేరని, కేంద్రం తన తప్పులను సరిదిద్దుకోవాలని నారాయణ డిమాండ్ చేశారు.

నువ్వు ఇంకా పురుగుల మందు తాగలేదా.


గజ్వేల్ :కాంగ్రెస్ సర్కార్ హయాంలో రైతులు ఎన్ని రకా లుగా ఇబ్బందులు పడుతున్నారో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఓ వైపు ఎల్‌నినో ప్రభా వం, మరోవైపు యూరియా కొరత, కరెంట్ కో తలు. ప్రభుత్వం సాగునీరు విడుదల చేయక పోవడం.. అన్నదాతలు ఇలా ఎన్నో రకాల సమస్యలతో దిక్కుతోచనిస్థితిలోకి వెళ్లిపోతు న్నారు.ఇక రైతు తనకేదైనా భూసమస్య ఉంద ంటే ఆ సమస్యను చెప్పినా.. ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా పట్టించుకునే అధికారులు చాలా తక్కువగా ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒక రైతు తన సమస్యను ఎమ్మార్వోకు విన్నవించుకుంటే.. అతడి సమస్యను ఎమ్మార్వో పరిష్కరించడం మాట అటుంచితే ఆ రైతు పట్ల అవహేళనగా మాట్లా డితే ఎలా ఉంటుంది.. అలాంటి వీడియో ఒకటి బయటకు వచ్చింది.భూమి సమస్యను పట్టుకుని తన కార్యాలయానికి వచ్చిన ఓ రైతన్నను గజ్వేల్ ఎమ్మార్వో నువ్వు ఇంకా బ్రతికే ఉన్నా వా.. పురుగుల మందు తాగలేదా అని నవ్వుతూ మాట్లాడటం రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్‌కు,



ప్రభుత్వంలో పనిచేస్తున్న రెవెన్యూ యంత్రాంగానికి ఎలాంటి చిన్న చూపు ఉందో మరోసారి చెప్పకనే చెబుతోంది.ఓ రైతు ఒక సమస్య వల్ల తన వ్యవసాయ భూమి, తన బ్రతుకుతెరువును కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆశ్రయిస్తే ఎమ్మార్వో అవహేళనగా నవ్వుతూ మాట్లాడటం.. ఈ క్రమంలో సదరు రైతు నా పరిస్థితి చూస్తే మీకు నవ్వు వస్తుందా అని అడిగితే ఆ ఎమ్మార్వో అహంకారంగా అవును వస్తది బరాబర్ వస్తది అని సమాధానం చెప్పడం గమనార్హం. దీనికి సంబంధించిన వీడియో నెట్టింట రౌండప్ చేస్తోంది.

35 మంది జూనియర్ లెక్చరర్లను తొలగించిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ

రంగారెడ్డి :ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. 35 మంది జూని యర్ లెక్చరర్లను (జూ) ఉద్యోగాలను నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసి ంది. వీరు నకిలీ పీజీ సర్టిఫికెట్లతో లెక్చ రర్ ఉద్యోగాలు పొందారని, వీరికి ఇచ్చి న షోకాజ్ నోటీసులకు సరైన సమా ధానంతో రాలేదు. అందుకే వీరిని విధుల నుంచి తొలగిస్తున్నామని ఇంట ర్మీడియట్ విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. 2014 కంటే ముందునుంచే కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న సుమారు 3000కు పైగా మందిని 2023లో రెగ్యులరైజ్ చేశారు.అయితే వీరిలో కొంతమంది ఇతర రాష్ట్రాల్లోని 16కు పైగా యూనివర్సిటీ ల్లో చదివినట్లు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సర్టిఫికెట్లు ఒరిజినలా లేదా నకిలీవా అని తెలుసుకునేందుకు ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఆ యూనివర్సిటీలను పరిశీలించారు. ఆ సర్టిఫికెట్లు నకిలీవి అని తేలడంతో వారికి ముందుగా నోటీసులు జారీ చేశారు. వాటికి సరైన సమాధానం రాకపోవడంతో వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వీరు రాష్ట్రంలోని రంగారెడ్డి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, నాగర్‌కర్నూలు, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, జగిత్యాలలోని జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్నారు.



బిల్డింగ్ 24 మీటర్ల ఎత్తుంటే ఫైర్ టవర్ ఉండాల్సిందే - ఎన్‌వోసీల నిబంధనల్లో ప్రభుత్వం కీలక మార్పులు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన, అగ్నిమాపక, ఎమర్జెన్సీ సర్వీసెస్, పౌర రక్షణ శాఖ తాత్కాలిక అగ్నిమాపక నిరభ్యంతర ధ్రువపత్రాల (ఎన్‌వోసీ) జారీకి సంబంధించిన నిబంధనల్లో కీలక సవరణలు చేపట్టింది. గత నెల 21న పురపాలక శాఖ జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుకు అనుగుణంగా ఈ సవరణలు అమలు చేసింది. ఈ ప్రక్రియలో భాగంగా ఆ శాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్?సింగ్ ?మాన్ గత నెల 23న భారతీయ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ల సమాఖ్య (క్రెడాయ్), జాతీయ రియల్ ఎస్టేట్ అభివృద్ధి మండలి (నరెడ్కో)తో పాటు తెలంగాణ బిల్డర్స్ ఫెడరేషన్ సహా ప్రముఖ నిర్మాణ పరిశ్రమ సంఘాల ప్రతినిధు లతో సంప్రదింపులు జరిపారు. తాత్కాలిక ఫైర్ ఎన్‌వోసీలపై ప్రధాన దృష్టిభవనాల ఎత్తు, ఫైర్ టవర్లు, ఫైర్ కమాండ్ సెంటర్లు, బేస్‌మెంట్లలోని జనరేటర్ గదులకు



వెంటిలేషన్ ఏర్పాట్ల లాంటి పలు అగ్ని, ప్రాణ భద్రతా నిబంధనలు అమలు చేయడంలో ఎదురయ్యే ఆచరణాత్మక సవాళ్లపై డైరెక్టర్ జనరల్ విక్రమ్?సింగ్ ?మాన్ విస్తృతంగా చర్చించారు. అనంతరం సవరించిన నిబంధనలు జారీ చేశారు. టెంపరరీ ఫైర్ ఎన్?వోసీల కోసం వచ్చిన దరఖాస్తులు పరిశీలించేటప్పుడు అగ్ని, ప్రాణ భద్రతా చర్యలను అమలు చేయడానికి స్పష్టమైన, ఏకరీతి, ఆచరణాత్మక విధానాన్ని ఏర్పాటు చేయడమే ఈ సవరణల ప్రధాన లక్ష్యమని ఆయన వెల్లడించారు. కొత్త నిబంధనలు ఈ నెల 7వ తేదీ నుంచే అమల్లోకి వచ్చాయని ఆయన స్పష్టం చేశారు. సవరించిన నిబంధనలు ఇవేగతంలో 18 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న అపార్ట్‌మెంట్ భవనాలకు ఫైర్ నిరభ్యంతర ధ్రువపత్రం పొందడం తప్పనిసరి. అయితే తాజాగా ఈ పరిమితిని 24 మీటర్లకు పెంచారు. ఇతర రకాల భవనాల నిబంధనల్లో ఎలాంటి మార్పులు లేవు.24 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తు ఉన్న ఏ భవనానికైనా దాని వినియోగంతో సంబంధం లేకుండా ఫైర్ టవర్, ఫైర్ కమాండ్ సెంటర్ రూమ్? ఏర్పాటు చేయడం తప్పనిసరి.బేస్‌మెంట్లలో ఉన్న డీజిల్ జనరేటర్ గదుల వెంటిలేషన్‌కు సంబంధించి ప్రత్యేకంగా నిర్దిష్ట సవరణలు చేశారు. కనీసం ఒక మీటరు ఎత్తు ఉన్న అగ్ని నిరోధక గోడ పైన లూవర్లను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇచ్చారు. అయితే ఈ గోడలు కచ్చితంగా రెండు గంటల పాటు మంటలను ఆపగలిగే సామర్థ్యం ఉండాలి.

భద్రకాళి, పద్మాక్షి దేవి నవరాత్రి ఉత్సవాలకు ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

●కుటుంబ సమేతంగా ఉత్సవాలకు హాజరుకావాలని కోరిన ఆలయ అధికారులు

●శరన్నవరాత్రుల్లో ప్రతిరోజూ అమ్మవారికి పూలంగిసేవ నిర్వహించనున్న వద్దిరాజు కుటుంబం



వరంగల్ తూర్పు, అక్టోబర్ 10

ఓరుగల్లు ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ భద్రకాళి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఫ్లోర్ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కుటుంబానికి ఆలయ అధికారులు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు.శనివారం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నివాసానికి దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత, భద్రకాళి దేవాలయ ప్రధాన అర్చకులు శేషు అయ్యగారు వెళ్లి ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. ఎంపీ రవిచంద్ర, ఆయన సతీమణి విజయలక్ష్మి, కుమారుడు వద్దిరాజు సాయి నిఖిల్ చంద్ర, కోడలు అనిలాతో పాటు సోదరులు వద్దిరాజు కిషన్--శశిరేఖ, వద్దిరాజు దేవేందర్--ఇందిర, వద్దిరాజు వెంకటేశ్వర్లు--ఉమామహేశ్వరి దంపతులను కుటుంబ సమేతంగా ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారికి, అమ్మవారి శేష వాహనాలకు ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూలంగిసేవ నిర్వహించే అవకాశం తమ కుటుంబానికి లభించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. నవరాత్రుల్లో వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చే అమ్మవారిని, శేష వాహనాలను రకరకాల పుష్పాలు, గజమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించి పూలంగిసేవను వైభవంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. భక్తులందరూ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అరవింద్ శర్మ, భరద్వాజ్ శర్మ, ఆలయ సూపరింటెండెంట్ కూచన హరినాథ్, నాగులు తదితరులు పాల్గొన్నారు.పద్మాక్షి దేవి ఉత్సవాలకు సైతం ఆహ్వానంహనుమద్గిరిపై కొలువై ఉన్న శ్రీ పద్మాక్షి దేవి ఆలయంలో నిర్వహించనున్న నవరాత్రి ఉత్సవాలకు కూడా ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు ఆహ్వానం అందింది. ఆలయ అర్చకులు నాగిళ్ల షణ్ముఖ శర్మ శనివారం ఎంపీ నివాసానికి వెళ్లి అమ్మవారి ఆహ్వాన పత్రికతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కుటుంబ సమేతంగా ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.ఈ సందర్భంగా పద్మాక్షి దేవి ఆలయ అభివృద్ధికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర తనవంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని ఆలయ అర్చకులు పేర్కొన్నారు. రెండు ప్రముఖ దేవాలయాల నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానాలు అందుకోవడం పట్ల ఎంపీ రవిచంద్ర సంతోషం వ్యక్తం చేశారు.

ఆడపడుచులందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు: మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు డాకోళ్ల ఆంజనేయులు గౌడ్.



దౌల్తాబాద్ అక్టోబర్ 10

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డాకోళ్ల ఆంజనేయులు గౌడ్ తెలంగాణ ఆడపడుచులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఆడబిడ్డలు బతుకమ్మ పండుగను ఆనందోత్సాహాలతో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.ప్రకృతిని ఆరాధిస్తూ, వివిధ రకాల పూలతో బతుకమ్మను పేర్చి పూజించడం తెలంగాణ సంస్కృతిలో విశిష్టమైన సంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. తరతరాలుగా వస్తున్న ఈ పండుగ మహిళల ఐక్యతకు, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాల వైభవానికి ప్రతీకగా నిలుస్తోందన్నారు. గ్రామాలు, పట్టణాల్లో వాడవాడలా నిర్వహించే బతుకమ్మ వేడుకలు ప్రజల్లో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు.తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ వేడుకలను మహిళలందరూ కుటుంబ సభ్యులతో, గ్రామ ప్రజలతో కలిసి సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు అందించడంలో బతుకమ్మ పండుగ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు.ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలని, తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని డాకోళ్ల ఆంజనేయులు గౌడ్ ఆకాంక్షించారు.

వరంగల్ రైల్వే స్టేషన్‌లో బంగారు గొలుసు చోరీ నిందితుడి అరెస్ట్

●రూ.3.50 లక్షల విలువైన 35 గ్రాముల నల్లపూసల గొలుసు స్వాధీనం

●జీఆర్పీ, ఆర్పీఎఫ్ సంయుక్త తనిఖీల్లో పట్టుబడిన నిందితుడు



వరంగల్, అక్టోబర్ 10

వరంగల్ రైల్వే స్టేషన్‌లో బంగారు నల్లపూసల గొలుసు చోరీ కేసులో ఓ వ్యక్తిని రైల్వే పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి సుమారు రూ.3.50 లక్షల విలువైన 35 గ్రాముల బంగారు నల్లపూసల గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో వరంగల్ జీఆర్పీ సీఐ వి. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో జీఆర్పీ, ఆర్పీఎఫ్, ఆర్పీఎఫ్ సీఐబీ సిబ్బంది సంయుక్తంగా రైల్వే స్టేషన్‌లో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నాలుగో నంబర్ ప్లాట్‌ఫారం వద్ద నూతన ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ చార్మినార్ పరిధిలోని జంగమేట్, రవీంద్ర నాయక్ నగర్ కాలనీకి చెందిన వద్య చందు నాయక్ (38)ను విచారించి తనిఖీ చేయగా, అతని వద్ద 35 గ్రాముల బరువున్న బంగారు నల్లపూసల గొలుసు లభించింది. దీని విలువ సుమారు రూ.3.50 లక్షలు ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. వరంగల్ రైల్వే స్టేషన్ పరిధిలో అనుప్రత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ గొలుసును చోరీ చేసినట్లు ప్రాథమిక విచారణలో గుర్తించామని తెలిపారు.పంచుల సమక్షంలో ఒప్పుకోలు, స్వాధీన పంచనామా నిర్వహించి బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు లు పేర్కొన్నారు. అనంతరం నిందితుడిని రిమాండ్ నిమిత్తం న్యాయస్థానానికి తరలించినట్లు వెల్లడించారు. ఈ తనిఖీల్లో జీఆర్పీ సిబ్బంది డి. రాము, కె. దినేష్, ఆర్పీఎఫ్ ఎస్ఐ జి. వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ ఎస్. శ్రీనివాస్, ఆర్పీఎఫ్ సీఐబీ ఏఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఎన్. రమేష్ పాల్గొన్నారు.

ప్రముఖ న్యాయవాది మర్కంటి శ్రీనివాస్‌కు సత్కారం

జన్మదినం సందర్భంగా శాలువా కప్పి సీతారాముల చిత్రపటం అందజేసిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



గజ్వేల్ అక్టోబర్ 10

ప్రముఖ న్యాయవాది మర్కంటి శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, సీతారాముల చిత్రపటాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రామకోటి రామరాజు మాట్లాడుతూ, న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ ప్రజలకు న్యాయపరమైన సేవలు అందించడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం వంటి సేవలు సమాజాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. వృత్తిపరమైన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, సామాజిక సేవకు ప్రాధాన్యతనిచ్చే వ్యక్తులు సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, కనకచారీ, యకూబ్, హరి, గోపాల్, జైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వరంగల్ చరిత్రను ముక్కలు చేసిన కేసీఆర్: ఎమ్మెల్యే నాయిని

●స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసమే అశాస్త్రీయంగా జిల్లాల విభజన

●స్థానిక యువత ఉద్యోగ అవకాశాలకు, వరంగల్ అభివృద్ధికి తీవ్ర నష్టం జరిగిందని ఆరోపణ

●జిల్లా విభజనకు పదేళ్లు పూర్తయిన సందర్భంగా కాంగ్రెస్ నిరసన ర్యాలీ

●డీసీసీ భవన్ నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీ.. కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



హనుమకొండ, అక్టోబర్ 10

కాకతీయుల చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన వరంగల్ మహానగరాన్ని స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం అశాస్త్రీయంగా విభజించి, జిల్లా ప్రజలకు తీరని అన్యాయం చేశారని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. వరంగల్ జిల్లా విభజన జరిగి పదేళ్లు పూర్తయిన సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విభజన జరిగిన రోజును వరంగల్ మహానగర ప్రజలకు చీకటి దినంగా



వరంగల్ నుంచి ప్రారంభమయ్యే ప్రజా ఉద్యమాలు రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేస్తాయనే ఉద్దేశంతోనే ఈ ప్రాంత రాజకీయ ఐక్యతను దెబ్బతీసేలా కేసీఆర్ జిల్లాల విభజన చేపట్టారని నాయిని ఆరోపించారు. సిద్ధిపేటకు అధిక ప్రాధాన్య త ఇస్తూ వరంగల్ అభివృద్ధిని విస్మరించారని మండిపడ్డారు. జిల్లా విభజనతో పరిపాలనా వ్యవస్థలో ఏర్పడిన సమస్యలు, స్థానిక యువతకు జరిగిన నష్టాన్ని ప్రజలు ఇప్పటికీ మరిచిపోలేదన్నా రు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వరంగల్ ప్రాంతానికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన గత పాలకులు రాజకీయ ప్రయోజనాలకే పెద్దపీట వేశారని విమర్శించారు. తెలంగాణ సెంటిమెంట్‌తో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకులు వరంగల్‌కు జరిగిన అన్యాయంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లా విభజనను గొప్ప విజయంగా ప్రచారం చేసుకోవడం కాకుండా ఆ నిర్ణయం వల్ల ఈ ప్రాంతానికి జరిగిన నష్టంపై వివరణ ఇవ్వాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కృషి చేస్తోందని నాయిని తెలిపారు. గత ప్రభుత్వ నిర్ణయాలపై ప్రశ్నించినప్పుడు సమాధానం చెప్పకుండా సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ ఛానళ్ల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ నాయకులపై విమర్శలు చేశారు. వరంగల్ చరిత్ర, ఆత్మగౌరవం, యువత భవిష్యత్తు కోసం తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.వరంగల్‌కు జరిగిన అన్యాయంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడంతో పాటు ఈ ప్రాంత హక్కులు, అభివృద్ధి, యువతకు ఉద్యోగ అవకాశాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కుడా చైర్మన్ గుండు సుధారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు

రాజాపేట అక్టోబర్ 10

రాజాపేట మండలం బొందుగుల గ్రామంలో ఆపదలో ఉన్న వితంతు మహిళలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చుకుంటూ బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఐలయ్య ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ లు 50 బస్తాల సిమెంట్ అందజేయగా లబ్ధిదారురాలు కృతజ్ఞతలు తెలిపారు. సహకరించిన మండల గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బాల్ద శ్రీకాంత్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మసిరెడ్డి సురేందర్ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



రామగుండం

దసరా సెలవులు ప్రారంభం కానున్న దృష్ట్యా ముందస్తు బతుకమ్మ సంబరాలను శుక్రవారం స్థానిక సెంట్ ఫాల్స్ హై స్కూల్ లో ఘనంగా జరుపుకున్నారు.ముందుగా ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ గౌరీ దేవికి పూలమాలలు వేసి పూజ చేసి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని,ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ,బంధాలు, అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు.విద్యార్థినులు, మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ,నృత్యాలు చేసి ఆకట్టుకున్నారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..